# **పత్రికా ప్రకటన**

విద్యా మంత్రిత్వ శాఖ **భారతీయ భాషా ఉత్సవ్** ను ప్రారంభించబోతూ, "**సాంకేతికత & భారతీయ భాషల**పై సెప్టెంబరు 30 నుండి అక్టోబరు 1, 2023 వరకు ఒక రెండు రోజుల సదస్సును నిర్వహిస్తుంది.

విద్యా మంత్రిత్వ శాఖ **భారతీయ భాషా ఉత్సవ్** ను ప్రారంభించబోతూ, "**సాంకేతికత & భారతీయ భాషల**పై సెప్టెంబరు 30 నుండి అక్టోబరు 1, 2023 వరకు ఒక రెండు రోజుల సదస్సును నిర్వహిస్తుంది. దీనిని సెప్టెంబరు 28, 2023 నుండి ప్రారంభమయ్యే 75 రోజుల భారతీయ భాషా ఉత్సవ్ లో భాగంగా నిర్వహిస్తుంది. భారతీయ భాషా ఉత్సవ్ లో భాగంగా ఈ సదస్సును బాబా సాహెబ్ డాక్టర్ బి . ఆర్. అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటరు ,డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రోడ్డు , న్యూఢిల్లీలో గౌరవనీయ విద్యా మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ గారు ప్రారంభిస్తారు. శ్రీ శ్రీధర్ వెంబు - ఛైర్మన్, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఐఐఐటి-డిఎమ్- కాంచీపురం, జోహో కార్పొరేషన్ సియిఓ కీలకోపన్యాసం చేస్తారు.

ఈ సదస్సులో మూడు ప్రధాన అంశాలపై సమావేశాలు ఉంటాయి. అవి (i) భారతీయ భాషల**కు** సాంకేతికత (ii) భారతీయ భాషల**లో** సాంకేతికత (iii) భారతీయ భాషల **ద్వారా** సాంకేతికత.

ప్రధాన అంశాల లక్ష్యం బోధనా రంగాలలో భారతీయ భాషల **కు** సాంకేతిక పరిజ్ఞా నాన్ని ఉపయోగించడం - అభ్యసన, సేవకు ముందు శిక్షణ, సేవలో ఉన్న ఉపాధ్యాయులు, పాఠ్యపుస్తక రచయితలు, పరీక్షకులు, నిపుణులు, క్రెడిట్ల ద్వారా భారతీయ భాషలో జ్ఞానా న్నీ నైపుణ్యాన్ని పరీక్షించడం, బోధన-అభ్యసన సామగ్రి అనువాదం, చివరిగా ఎన్ఈపి2020లో ఊహించిన విధంగా, ప్రస్తుతం నెలకొనివున్న విద్యా ప్రతిబింబవ్యవస్థ నుండి భారతీయ భాషా ప్రతిబింబవ్యవస్థకు సుగమంగా మార్పు చేయడం.

ఈ రెండు రోజుల సదస్సు సమయంలో, భారతీయ భాషలలో విద్యా దర్శనాన్ని సాధించడానికి విద్యా రంగంలోని భాగస్వాములందరూ అమలు చేయడానికి ఒక మార్గదర్శకరేఖాచిత్రాన్ని సిద్ధంచేయటం జరుగుతుంది. విభిన్న వృత్తులు,రంగాలనుండి సుమారుగా 1000 మంది వ్యక్తులు హాజరవుతారని భావిస్తోంది. వీరిలో విద్యావేత్తలు, విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, ఎడ్యుటెక్, ఇన్ఫోటెక్ పరిశ్రమ, సాంకేతిక నిపుణులు, మాధ్యమం, ఫ్రీలాన్సర్లు మొదలైనవారు ఉన్నారు.

ఈ స దస్సును విద్యా మంత్రిత్వ శాఖ (MoE) నిర్వహిస్తుంది. నైపుణ్యాభివృద్ధి - వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ (MSDE) వాటి భాగ సంస్థలైన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్ (CIIL), యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (UGC), నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరమ్ (NETF), ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (AICTE), నేషనల్ సెంటర్ ఫర్ వొకేషనల్ & టెక్నికల్ ఎడ్యుకేషన్ (NCVTE), నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్స్ ఎడ్యుకేషన్ (NCTE), భారతీయ భాషా సమితి (BBS), మొదలైనవి. వివరాలు సదస్సు వెబ్సైట్: https://technology-bharatiyabhasha.aicte-india.orgలో అందుబాటులో ఉన్నాయి.